


ఈశ్వరుడు, కృష్ణుడు ఒకే వూరికి చెందినవాళ్ళు. చిన్నతనంనుంచీ కలిసి మెలిసి తిరిగి ఒకే స్కూల్లో, ఒకే కాలేజీలో చదువుకుని డిగ్రీలు తెచ్చుకున్నారు. వయసుతోపాటు స్నేహాన్ని ఆప్యాయతని పెంచుకుని ఇప్పుడు ఒకే ఆఫీసులో ఉద్యోగం చేస్తున్నారు.

ఈశ్వరుడు ముక్కోపి. అతన్ని మొదటినుంచి దూకుడు స్వభావం. అయితే ఈశ్వరుడు ఒకో సందర్భంలో తొందరపాటుతో ప్రవర్తించినా, వెనువెంటనే తిరిగి ఆలోచించుకుని పశ్చాత్తాప పడతాడు. కృష్ణుడి స్వభావం ఇందుకు పూర్తిగా విరుద్ధమయినది. కృష్ణుడు మిన్ను విరిగి మీదపడినా చలించడు. ఎల్లప్పుడూ చిర్నవ్వు నవ్వుతూ వుంటాడు. ఉద్రేక స్వభావంతో ఈశ్వరుడు అప్పుడప్పుడూ తొందరపడినా కృష్ణుడు చిర్నవ్వుతో సర్దుకునిపోతాడు. అందువలన వారి స్నేహం అప్పుడప్పుడు ఒడుదుడుకులకి లోనయినా ఆ వెంటనే సర్దుకుని తిరిగి మామూలుగా సాఫీగా సాగిపోయేది.

ఈశ్వరుని భార్య పార్వతి. పార్వతి పూర్వకాలం మనిషి. సర్దుకుపోయే గుణంగల మనిషి. పార్వతిది చామన చాయ. మనిషి కొద్దిగా పొట్టి. స్థూల శరీరమనే చెప్పవచ్చును. రుక్మిణి కృష్ణుడి భార్య. ఎర్రగా, సన్నగా శలాకలా వుంటుంది. వత్తయిన వుంగరాల జుత్తు, పెద్ద పెద్ద కనులు. రుక్మిణి అందమయిన మనిషి. అయితే రుక్మిణికి కొంచం కోపం పాలు ఎక్కువ. ప్రతి చిన్న విషయానికీ చలించి తను అవస్తపడి, కృష్ణుణ్ణీ ఆ అవస్తకి గురిచేస్తూ వుంటుంది. ఆ అవస్తలన్నిటికీ తట్టుకుని సంసారం సాఫీగా సాగిపోవటానికి అవసరమయిన చిట్కాలు అనుభవం మీద అలవర్చుకుని సంసార నౌక జాగ్రత్తగా సాఫీగా సాగిపోయే జాగ్రత్త పడుతుంటాడు కృష్ణుడు.

ఎక్కువ అద్దెలు పెట్టలేక వూరి చివర్న ఓ కొంప అద్దెకి పుచ్చుకుని రెండు వాటాలు చేసుకుని వుంటున్నారు ఈశ్వరుడూ, కృష్ణుడూ. అక్కడికి ఆఫీసు దూరమయినా ఇద్దరూ కలిసి ప్రొద్దుటా సాయంత్రమూ నడచి ఆ కష్టాన్ని కమిలిగా సులువుగా అధిగమించటం నేర్చుకున్నారు.

ఈశ్వరుడికి నలుగురు పిల్లలు. అతను

**మీకు సంతానం లేదా?**



అనేక , ఖరీదు వ్యాధులవల్ల వికల్పంచే, నిరాశచెందిన సోదరీమణులు, మా సలహా సహాయ దింపులచే, దేశములో పలు ప్రాంతముల స్త్రీలు, సంతానవతులై పంపిన ప్రశంసా పత్రములు అనేకము గలవు. ఉచిత సలహా. వివరములకు:

**శ్రీనాగార్జున మూలికా కుటీరం**

రైల్వే స్టేషన్‌వద్ద — రామాలయం వీధి,

తెనాలి—2.

**ఫోల్డింగ్ ఫిఫ్టీ షాట్ పిస్టల్**

(లైసెన్సు అక్కరలేదు)



రష్యన్ మాడల్ పిస్టల్. దొంగలు & క్రూర మృగముల నుండి మిమ్మల్ని రక్షించుకోవచ్చును. డ్రామా, సర్కస్ ఆటగాళ్లకు కూడా చాలా ఉపయోగపడును. 100 షాట్స్ ఉచితం. వెల: రు. 12.50 పోస్టేజి రు. 2.50 డీలక్స్ (Sup) రు. 20 పోస్టేజి రు. 3. బెల్టు (Sup)తో క్రోం లెదర్ కేసు రు. 8. ఎక్స్ట్రా షాట్స్ వందకి రు. 2.

STAR TRADING CO.

Chhapeti, Aligarh (U P.)

**35సం॥ అనుభవం**

**వరి బీజము బుడ్డలు బీజకుట్లు మొదలగు వ్యాధులకు ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును**

వివరములకు: **రే అండ్ కో ఆసుపత్రి**

గౌలిగూడ సిటీ బస్ డిపో ఎదుట,

రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆ.ప్ర

ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 30544.

# మగాడి మగతనం

'ఫామిలీ ప్లానింగు' గురించి తెల్సుకునేప్పటికి సమయం మించిపోయింది. పెద్ద పిల్లలు ఇద్దరూ హైస్కూల్లోనూ చిన్న పిల్లలు ఎలిమెంటరీ స్కూల్లోనూ చదువుతున్నారు. రుక్మిణికి ఇద్దరే పిల్లలు. పిల్లవాడు ఎలిమెంటరీ స్కూలులో చదువుతున్నాడు. రెండోది ఆడపిల్ల. రోహిణి అని పేరు. రోహిణి ఇంకా పసిది. రోహిణి ఎప్పుడూ పార్వతి చంకనే వుండేది. రుక్మిణికి పిల్లలంటే విసుగు. అందువలన రోహిణి ఆలనా పాలనా పార్వతే చూసుకునేది. వేళకింత వండిపడేసి రుక్మిణి ఏ పత్రికలో చదువుకుంటూ వుండేది. పార్వతికి పిల్లలంటే అపురూపం. పార్వతి మధ్యతరగతి సంసారంనుంచి వచ్చి మధ్యతరగతి సంసారంలోనే పడింది. పార్వతి పెళ్ళయేప్పటికి ఆమె తల్లిదండ్రుల సంసారం పూర్తిగా చితికిపోయి పుట్టింటి ఆదరణ సన్నగిలింది. రుక్మిణి తలిదండ్రులకి ఒకే ఆడపిల్ల కావటాన ఈనాటికీ పుట్టింటినుంచి ఏదో రూపాన అందుకుంటూనే వుంది ఇప్పటికీ నగలనీ, నాణ్యాలనీ.

ఏదయినా మిన్ను విరిగి మీద పడేదాకా మొగాళ్ళు ఇంటి సంగతి అంతగా పట్టించుకోరు. ఈశ్వరుడూ, కృష్ణుడూ ఆ పనే చేసారు.

సుమారు నెల్లాళ్లనుంచి రుక్మిణి గుసుస్తూ వుంది. కృష్ణుడు మొదట దాన్ని గురించి అంతగా శ్రద్ధ చూపించలేదు. రాను రాను పత్తిడి ఎక్కువయింది. దానికి తట్టుకోలేక కృష్ణుడు అసలు విషయమేమిటనే ప్రశ్నకి వచ్చాడు అప్పటికి. ఆ రోజు ఆఫీసుకి బయలుదేరే సమయంలో ఉధృతంగా ఆ ప్రస్తావన తెచ్చింది రుక్మిణి. ఆపసోపాలు పడుతూ నయగరాలు పోయింది కృష్ణుడి చేత బ్రతిమాలించుకుని విషయం వెల్లడి చేసింది, చివరకి.

పార్వతి ఈ మధ్య అదోకలా వుంటోంది. సరిగా మనస్సు విప్పి మాట్లాడదు. రుక్మిణివంక అదోకలా చూస్తుంది. పిల్లల మీద గట్టిగా కేకలు వేసి, వాళ్ళని తిట్టి, కొట్టి పార్వతి రుక్మిణి మీద తనకు గల అయిష్టాన్ని ఆ రకంగా తీర్చుకుంటూంది. ఇల్లు సంతలా తయారయింది.

'ఏమ్మీ అవటంలేదు గదా! లేనిదాన్ని కల్పించుకుని అనవసరంగా నువ్వెందుకు బాధపడటం?' అన్నాడు కృష్ణుడు.

'నోటితో చెప్పాలా ఏమిటి? ఆవిడ మనస్సులోని కుళ్ళు అంతా చూపుల ద్వారా తెలుస్తూనే వుంది' అంది రుక్మిణి విసుక్కుంటూ.

'నువ్వూ పార్వతిని అట్లాగే చూస్తున్నావటగా?' కోపాడు కృష్ణుడు.

'నేనా? నాకేంటి పని? అసలు మీకు ఎవరు చెప్పారు?' అంది రుక్మిణి అనుమానంగా. కృష్ణుడు ఇరుకున పడ్డాడు. 'ఎవరు చెప్పారు మీకు? చెప్పండి' అని రొక్కించింది రుక్మిణి.

'అహ. ఎవరూ చెప్పలేదులే. రెండు చేతులూ కలిస్తేనే గదా చప్పట్లు మ్రోగేది' అన్నాడు. రుక్మిణి బుంగమూతిపెట్టి అలిగింది. రుక్మిణి అలిగిందంటే కృష్ణుడు భయంతో వణికిపోతాడు. తీవ్రమయిన ఆ తాకిడికి కృష్ణుడి 'డిప్లొమసీ' ఎందుకూ పనికిరాకుండా గాలికి ఎగిరిపోతుంది.

'పోనీ, సర్దుకుపోరాదా? పార్వతివలన ఏదైనా పొరపాటువుంటే మనమే సర్దుకుపోతేనే గొప్పతనం గాదా!'—అన్నాడు అనునయిస్తూ.

రుక్మిణి బుసలుకొట్టింది—పై పెదవిపైన చిరుచెమట్లు పోసాయి. 'నాకేం ఆ కర్మ పట్టలేదు. అత్తా, ఆడపడుచా? అసలు ఆవిడ మాటల్ని చూపుల్ని భరించి వుండటానికి నేనేం గతిలేక పడివున్నానా? ఆవిడ మోచేతికింద నీళ్ళు తాగుతున్నానా?' రోషంగా అంది.

'అయితే ఇంతకీ ఇప్పుడు ఏం చేద్దామంటావు?' అన్నాడు కృష్ణుడు.

'అదీ చెప్పాల్నా? వెంటనే ఇల్లు మార్చేయండి. ఏదో మన దార్ని మనం ఉందాము.'

'అది సరే. అసలు కారణం ఏమిటి అని?'

'కారణాలు కావాలా? ఇష్టం లేదంతే.' ఖండితంగా అంది. రుక్మిణి.

'ఈశ్వరుడు అడిగితే ఏట్లాగే చెప్పనా? అతను ఏమనుకుంటాడు? ఇన్నాళ్ళూ కలిసి మెలిసి చక్కగా వున్నాం. ఇప్పుడు విడిపోతే ఏం బాగుంటుంది? నువ్వే చెప్పు.' అన్నాడు. రుక్మిణి కన్నీరు పెట్టింది.

కృష్ణుడు రుక్మిణిని అనునయించాడు. విన్నపం చెప్పాడు. బుజ్జగించాడు. బ్రతిమాలాడు. బామాలాడు.

'అసలేం జరిగిందో చెప్పు. నే కమ క్కుంటాను?' అని బ్రతిమాలాడు.

'ఏం లేదు. ఈ మధ్యన ఆవిడ మెడలో ఓ గొలుసు తగిలించుకుని తిరుగుతూంది. అదీ మిడిసిపాటు. తళ తళ మెరిసే ఆ గొలుసు ముచ్చటగా వుంది. 'ఎక్కడ చేయించారు? ఎంతయింది?' అన్నాను. గర్వంగా నవ్వి వూరుకుంది గాని సమాధానం చెప్పదు. ఆవిడకి మనమంటే చులకనగా వుంది. 'గొలుసు భాగ్యానికి అంత గర్వం ఎందుకు ?' అన్నాను. చిన్నపుచ్చుకుంది. ఆ మాత్రానికే ఆ మనిషి అంత మిడిసి పడాలా ? నాక్కోపం వచ్చింది. అప్పట్నుంచీ మొట మొట్లాడుతోంది. నాకూ ఆవిణ్ణి చూసి చీమలు తేళ్ళు ఒంటిమీద పాకుతున్నట్లు వుంటూంది. అసలు వాళ్ళతో మనకేంటి? మంచిగా వుంటేనే మంచి. లేకుంటే ఎవరి దారి వారిది.' అని తన నిర్ణయం చెప్పేసింది రుక్మిణి.

కృష్ణుడు కాసేపు మౌనంగా వుండి పోయేడు.

'ఏమంటారు?' రెక్కించింది రుక్మిణి.

'చూద్దాం'

'అదేం కుదర్దు. మీరు వెంటనే వేరే ఇల్లు చూడండి. కాదంటే నన్ను మా పుట్టింటికి పంపించెయ్యండి.'

'అదేమిటి ?'

'అవును. మీకు నాకంటే వాళ్ళు ఎక్కువనుకుంటే అపని చెయ్యండి.' అంది రుక్మిణి ముక్కు చీదుతూ. రుక్మిణి మొహం ఎర్రబడింది, తడి కనులు మీనముల్లా కదిలాయి.

కృష్ణుడు విచలితుడయేడు.

రుక్మిణిని దగ్గరకి తీసుకుని ఓదార్చేడు. ప్రేమగా ముంగురుల్ని నిమిరేడు. కన్నీరు తుడిచి ఆప్యాయంగా అనునయించేడు.

'సర్లే. నీకంత కష్టంగా వుంటే అట్లాగే ఇల్లు మారుద్దాం. నాకు నీకంటే ఎక్కువేముంది? ఆసంగతి నీకు తెలియదా?' అన్నాడు.

రుక్మిణి కళ్ళు మెరిసాయి. ఎంతో సంతోషంతో లేచి అప్పటికప్పుడు మంచి కాఫీ కలుపుకుని వచ్చి కృష్ణుడికిచ్చింది.

కృష్ణుడు కాఫీతాగి బయటికి వచ్చేసరికి ఈశ్వరుడు వీధిలో మంచుని అతనికోసం చూస్తున్నాడు.

ఇద్దరూ కలిసి నడిచారు.

'ఏమిటోయ్ ! అట్లా వున్నావ్?' అడిగాడు ఈశ్వరుడు.

'ఏంలేదు.'

'ఏదో వుంది. లేకపోవటమేమిటి ?'

కృష్ణుడు నవ్వాడు. 'వుందనుకుంటే వుంది. లేకుంటే లేదు.' అన్నాడు.

'సరే. ఇప్పుడు నేను వుందంటున్నాను గనుక అదేమిటో చెప్పు.' అని విలదీసాడు ఈశ్వరుడు.

'ఇల్లు మార్చాలనుకుంటున్నాము.' నిదానంగా జారవిడిచాడు కృష్ణుడు. ఈశ్వరుడు గతుక్కుమన్నాడు. అంతలోనే ఇంతెత్తున ఎగిరిపడి 'నీకు బుద్ధివుందా ?' అని అరిచాడు.

'లేదు.' తాపీగా సమాధానం చెప్పాడు కృష్ణుడు.

'లేకపోతే ఏంటిది ? ఇప్పుడంత అవసరం ఏమొచ్చిపడిందని ?' కాస్త తగ్గి అన్నాడు ఈశ్వరుడు.

(38వ పేజీ చూడండి)

# భారతీయ చిత్రకారులు

రచన, చిత్రాలు: కాలిపు సోమరాజు

## బేంద్రే (జననం : 1910)



వీరి పూర్తిపేరు నారాయణ శ్రీధర్ బేంద్రే. వీరి జన్మస్థానం ఇండోర్.

స్వగ్రామంలోనే వీరు తమ చిత్రకళాభ్యాసం ప్రారంభించేరు. తర్వాత బొంబాయి డిప్లమా సంపాదించేరు. కాశ్మీరులో ఉంటూ అచ్చటి రమణీయ దృశ్యాల్ని చిత్రించేరు. తర్వాత వ్యక్తి చిత్రాలు, భిత్తి చిత్రాలు వేసేరు. కథలకు చిత్రాలు వేసేరు. చిత్రకళాధ్యాపకులుగ పని చేసేరు. సినిమాలలో కళా విభాగానికి దర్శకత్వం వహించేరు. 1943 లో మొట్టమొదటగా వీరి చిత్రాలు ప్రదర్శింపబడ్డాయి. తర్వాత వీరు ఇంగ్లండు, స్విట్జర్లెండు, ఫ్రాన్స్, అమెరికా, బెల్జియమ్ మొదలైన దేశాలు సందర్శించేరు.

వీరు రంగులతో అనేక ప్రయోగాలు చేసేరు. ఈ ప్రయోగాలే ఉన్నతికి మార్గాలని వీరంటారు. ఈ విధంగా వీరు తన శైలిని మారుస్తూ వచ్చేరు. మొదట్లో వీరు ఆకృతి సంబంధమైన చిత్రాలు వేసేరు. తర్వాత అమూర్తీకరణం వైపు మొగ్గేరు. చివరకు వీరు ఆకృతి ప్రధాన చిత్రశైలినే స్వీకరించేరు.

# అమృతాంజన్ గ్రైప్ మిక్స్చర్

పాప ఆరోగ్యానికి,
సంతోషానికి దివ్యామృతం

అజీర్ణం, వాయువు,
కలతనిద్ర, వాంతులు,
విరేచనాలవంటి బాధలు
వెంటనే తగ్గిపోతాయి.
ఆకలి, జీర్ణశక్తి బాగా
ఉంటాయి.
పాపాయి ఆరోగ్యం
బాగుపడుతుంది.






అమృతాంజన్
లిమిటెడ్

FDS.AG.1660 TEL A





"బరకగా ఉండే
పాత కాలపు
పళ్ల పొడులు
మీ చిగుళ్లకు పళ్లకు
చెరుపు చేస్తాయి...!"




## కాల్గేట్ టూత్ పౌడరుతో మీ చిగుళ్లను, పళ్లను కాపాడుకోండి. చెడు శ్వాసను అరికట్టండి !

కాల్గేట్ టూత్ పౌడరుతో అధునాతన దంత సంరక్షణ పొందు పెసెరిది — దాని చలవ చల్లనికరమైన రుచిని మీరు ఎంతో మెచ్చుకుంటారు! మీ కుటుంబం కోసం ఈ నాడే ఓక డబ్బా కొనండి!

SP.G. 20. TL.


# మగాడి మగతనం

(20 వ పేజీ తరువాయి)

'ఏమయినా సరే అది జరగటానికి వీలులేదు.' అన్నాడు మళ్ళీ.

'ఎందుకు వీలులేదు ?' అని అడిగాడు కృష్ణుడు.

'అదంతే.' అసలు కారణం ఏమిటో చెప్పకుండా...?

'నాకు ఈ నీళ్ళు పడటంలేదు.'

'అబద్ధం ! ఇన్నాళ్ళు లేనిది, ఇప్పుడు ఒక్కసారిగా ముంచుకుని నీకీ కష్టం వచ్చిందా ?'

'అవున్నిజం. సాయంత్రం ఇల్లు మూడాలి. ఒకటి రెండ్రోజులలో ఇల్లు మారతాం ?'

'అసలు సంగతేంటి ? నావల్లగాని, పార్వతివల్లగాని మీ మనస్సుకి ఏమయినా కష్టం కలిగిందా ?'

'అవును. నీవా థేవడలేకుండా వున్నాను నేను. ప్రతిదానికీ నన్ను తిడతావు. ఇంతెత్తున ఎగిరిపడతావు. నీ కోపతాపాలు భరించి వుంటానికి నేనేం నీ కట్టుకున్న పెళ్ళాన్నా ?'

ఈశ్వరుడు తెల్లబోయి చూసాడు.

'ఒకవేళ నావలన ఏమయినా పొరపాటు జరిగితే క్షమించమని అడుగుతాను. నా సంగతి నాకు తెలీదా ? ఆమాత్రం స్నేహితునిమీద క్షమ చూపించలేవూ?' దీనంగా అడిగాడు, ఈశ్వరుడు.

'కనకనే ఇన్నాళ్ళూ భరించాను. మొన్న ఆఫీసులో ఇంతెత్తున ఎగిరిపడి నామీద నానాఅల్లరీ చేసావా ? ఎన్నాళ్ళని భరించేది? ఇక మనం కలిసివుంటం సాధ్యపడదు. అంతే.' అన్నాడు కృష్ణుడు.

'అంతేనంటావా ?' ఈశ్వరుడి కనులు ఎర్రబడ్డాయి. అంతలోనే దిగజారిపోయాడు.

కృష్ణుడు మౌనంగా నడిచాడు.

'దీనికి చెల్లాయి రుక్మిణి ఒప్పుకుందా?' ఇంకా ఈశ్వరుడిలో ఆశ మిగిలేవుంది.

'ఒప్పుకోకపోతే వీపు సగిలేస్తాను. నేనూ మగాణ్నే. నాకూ పౌరుషంవుంది. నాయిష్టం వచ్చినట్లు బ్రతకటానికి నాకూ హక్కు వుంది. అసలు ఇందులో నీ బలవంతం ఏమిటీ అంట ?'

'సర్లే, సర్లే. రోహిణినిగూడా తీసుకు

వెళ్తావా ?'

'ఆఁ. ఏది ఏమయినా సరే ఇక నీఇంటి మీద కాకి నా ఇంటిమీద వాలటానికి వీలు లేదు.'

ఈశ్వరుడు కోపంగా చూసాడు. గట్టిగా అరిచాడు. బ్రతిమాలాడు. భంగ పడి ఇంతఎత్తున లేచి చెడామడా తిట్టాడు. 'నా నోరు మంచిదిగాదు. నేను వెధవని అని ఒప్పుకుంటాను. కాని నువ్వు నాకంటె వెధవనిరా. కాకుంటే ఇట్లా మాట్లాడవు.' అని చివాల్న వెనుదిరిగి గబగబా వెళ్ళి పోయాడు, ఈశ్వరుడు.

'ఒరేయ్. ఆఫీసురా.' వెనకనించి కృష్ణుడు అరిచాడు.

'ఆఫీసులేదు. నీ మొహమూలేదు.' అని




ఈశ్వరుడు గబగబా వెళ్ళిపోయాడు!

కృష్ణుడు రోజంతా అదోకలా వున్నాడు. ప్రక్కన ఈశ్వరుడు లేక ఒకచెయ్యి పోయి నట్లు అన్పించింది. అసలు సెక్షనులో సందడేలేదు. ఈశ్వరుడి కొడుకు వచ్చి సెలవు చీటీ ఇచ్చి వెళ్ళాడు, మధ్యాన్నం.

ఈశ్వరుడు ఏమయినట్టు? సెలవు పెట్టి ఏం చేస్తున్నట్టు?

కృష్ణుడు ఈరోజు నిర్దయగా ప్రవర్తించాడు. విడిపోదల్చుకున్నప్పుడు స్నేహం అంతటి బాధకీ గురికాక తప్పదు. పరిస్థితులు అంత కఠినంగా వుంటాయ్. అసలు కారణం చెప్పినట్లయితే ఈశ్వరుడు పార్వతిమీద ఇంతవిత్తున ఎగిరిపడతాడు. అది కృష్ణుడికి ఇష్టంలేదు. ఈ ఆడవాళ్ళు ఇంతే. పెద్దకారణం లేకుండనే వూరికే మనస్పులు విరుచుకుంటారు. అది చిలికి చిలికి గాలివాన అవుతుంది. మొండి పట్టు దలకు పోతారు. అందుకోసం ఎంతవరకైనా తెగించటానికి మూర్ఖంగా సాహసిస్తారు. శతవిధాల మొగవాడ్ని లొంగదీసి తమదారికి తీసుకువస్తారు. ఆడదాని కన్నీరు చూసి భరించలేక పోవటం మొగాడి బలహీనత. గతంలో చరిత్ర సృష్టించిన అన్ని ఉపద్రవాలకూ అసలీ ఆడదాని తెలివితక్కువతనం, మూర్ఖతే కారణం.

తీరా చూడబోతే అసలు విషయం వుండదు. మూడుముళ్ళూ వేసి ముకుతాడు వేయించుకున్నాక ప్రతిమొగాడూ ఆడదాని మూర్ఖత్వానికి తలఒగ్గక తప్పదేమో!

ఆస్థితిలోనే కృష్ణుడు, ఈశ్వరుడితో అంతకఠినంగా మాట్లాడాడు. అవమానంతో పిచ్చెత్తినట్లయి ఈశ్వరుడు ఆఫీసు మానేసాడు.

ముందుచూస్తే నుయ్యి, వెనకగొయ్యి.
ఏమయేట్లు? ఏంచేసి చచ్చేట్లు?

ఆఫీసు విడిచి పెట్టాక కృష్ణుడు బజారంతా కలయదిరిగాడు.

ప్రక్కన ఈశ్వరుడు లేక ఏదోలా వుంది. తిరిగి తిరిగి కాళ్లు నెప్పెట్టి తప్పక ఇల్లుచేరాడు కృష్ణుడు. వీధి అరుగుమీద దిక్కుమొహం పెట్టుకున్న ఈశ్వరుడు కృష్ణుడ్నిచూసి విసురుగా తల అటువయిపు తిప్పుకుని బుసలు కొట్టాడు. ఈశ్వరుని ఒడిలో రోహిణి కేరింతాలు కొడుతున్నది.

## మగాడి మగతనం

కొత్త చీర కట్టుకుని, ముస్తాబయి రుక్మిణి కృష్ణుడికి స్వాగతం పలికింది.

కాఫీ తీసుకునివచ్చి ఇచ్చి ప్రక్కనే కూర్చుంది.

'ఇల్లు మాట్లాడాను. బాగా వసతిగా వుంది. మూడుగదులు. అద్దె కొంచెం ఎక్కువే? అయినా ఇంతకంటె సౌకర్యంగా వుంటుంది. రామారావుపేటలో' చెప్పుకు పోయాడు కృష్ణుడు, కూర్చోకుండానే.

రుక్మిణి కంగారుపడి అంది 'అడ్వాన్సు ఇచ్చారా?'

'లేదులే. నీక్కూడా చూపించి నీకు వచ్చాక ఇద్దామని వూరుకున్నాను. ఆలస్యం అయితే ఎవరో తన్నుకపోతారు. వెళ్ళిచూసి వద్దామా?'

'ఇప్పుడు ఒద్దులెండి.'

'అదేమిటి?!'

'అవునిప్పుడు సినిమా ప్రోగ్రాం పెట్టాను. ఇల్లు సంగతి తర్వాత నిదానంగా...

'అదేంకుదర్దు. వెళ్ళి చూద్దాం పద. సామాను మార్చటానికి బళ్ళు అవీ

### విచిత్ర దినము

నేడు స్వాతంత్ర్య దివసము, బిడువడిన
జన గుండెల సవ్వడులు జలమని
కురిసిన దినమ్ము, గాఢాంధ కూపమందు
క్రుంగిపోయిన జాతికి మస్పణ తరుణ
కిరణ మాలి అందిన, పరమ శుభ
సుప్రభాతమ్ము గల్గిన సుదిన, మతి
సరళ స్వేచ్ఛానిలాల మాధురుల రుచులు
అందిన దినమ్ము, జనుల హృన్మందిరాల
జనని పూజకు గగన గణగణము
భక్తి జేగంటలై మ్రోగ, రవళ్య
మొక్క కాంతిదామమువోలె చక్కనైన
కాంతి ధామమ్ము పోలి మనుపిం
నట్టి పర్వమ్ము, పట్టిన పట్టు విడక
ఒక్క కుందేలు, సింగము నుక్కడంచి
చెవులు నులిమి తరిమిన విచిత్రదినము.
నేడు స్వాతంత్ర్య దినము.

—కె. ఎస్. వి. నరసింహమ్

మాట్లాడాలి. మళ్ళీ మాకు సెలవు కుదరదు. సినిమా గినిమా తరవాత చూసుకో వచ్చు.'

'అదిగాదండీ...' రుక్మిణి గునిసింది.

'ఏదిగాదండీ! ఆ పోర్షనూ ఎవడో తన్నుకుపోతే మరల తమరు నా పీకల మీదకి ఎక్కికూర్చుని నాట్యం చేస్తారు. ఆ బాధ నేను పడలేను...'

'పాపం! పార్వతి మంచిదేనండీ. తను మధ్యాహ్నం వచ్చి చాలసేపు కూర్చుని వెళ్ళింది. ఈ రోజున ఈశ్వరుడుగారు నానా గొడవ చేశారుట. వాళ్ళు ఇంట్లో అన్నాలు తినలేదు ఒంటిగంట దాకా. నే వెళ్ళి బ్రతిమాలితే అప్పుడు భార్యాభర్తలు ఎంగిలిపడ్డారు.' రుక్మిణి అదోకలా చూసి అంది.

'అయితే...! నాకేంటి?' విసురుగా అన్నాడు కృష్ణుడు. లోపల అతని గుండెలు విషయం తెల్సుకోవాలని ఆతృత చెందాయి. ఇంతలోనే ఏమయింది?!

'పాపం 'వాళ్ళు' మంచివాళ్ళండీ. నేనే అపోహపడ్డాను. తొందరపడ్డాను. అసలు మనం ఇల్లు మారవద్దు. వద్దండీ...'

'ఇంత గొడవఅయాక అదేం కుదర్దు. నేను ఒప్పుకునేది లేదు.'

'అబ్బబ్బ! వినిపించుకోరేం? అసలేం గొడవేం లేదండీ. ఆవిడ అసలు అటువంటి మనిషిగాదు. తప్పు నాదే అంటున్నాగా'!

తర్జనభర్జన అయాకకూడా కృష్ణుడు తన పట్టు విడువలేదు. రుక్మిణి కళ్ళొత్తుకుంది. మగవాడికి భగవంతుడిచ్చిన శాపం పనిచేసి కృష్ణుడు మెత్తబడక తప్పలేదు. తిట్టుకున్నా తన్నుకున్నా ఏమనుకున్నా అదిమాత్రం తప్పలేదు. ఆడదాని కన్నీటికి కరగని మొగమనిషి ఎవరసలు? అంత అయాక రుక్మిణిని సముదాయించి తన మగతనం నిరూపించుకున్నాడు మళ్ళా కృష్ణుడు.

రుక్మిణి తెప్పరిల్లి లోపలికి వెళ్ళి మొహం కడుక్కుని పౌడరు అద్దుకుని వచ్చింది.

'ఇక బయల్దేరండి మరి! పార్వతివాళ్ళు సిద్ధంగా వున్నారు. టికెట్లు మధ్యాహ్నమే వాళ్ళ కుర్రాడితో తెప్పించారు.'

'ఊహు.' రోషంగా అన్నాడు కృష్ణుడు

'అదే వద్దన్నది. మావారు మంచివారుగా! అన్నట్టు మీ స్నేహితుడు అలిగి కూర్చున్నారట. పార్వతి చెప్తే ఇంతెత్తున ఎగిరిపడ్డారట! ఆయన్ని బ్రతిమాలి బయలుదేరతీయటం మీ బాధ్యతే! మరి లేవండి. లేవండి. ప్రతిదానికి ఇట్లా పట్టింపులుపోతే ఎలా చంటిపిల్లల్లా?' అని తొందర చేసింది రుక్మిణి.

కృష్ణుడు పళ్ళునూరుతూ బయటికి నడిచాడు.

చేతులు పైకిమడుస్తూ, మెల్లిగా — బుసగొట్టుతున్న 'పొడుగుపాము' వలె కూర్చునివున్న ఈశ్వరుణ్ణి సమీపించాడు. కృష్ణుడు.

రుక్మిణీ పార్వతీ అలంకరణ పూర్తి చేసుకుని తయారయి లోపల్నుంచి వచ్చేసరికి ఇంటి ముందు రెండు రిక్షాలు ఆగివున్నాయి.

ఈశ్వరుడు, కృష్ణుడూ ఆ రిక్షాల ప్రక్కన నిలబడి వున్నారు బందిపోట్లా. రిక్షాలు సినిమాహాలు చేరేసరికల్లా ఈశ్వరుడు పకపక నవ్వుతూ కృష్ణుడితో ఏదో విషయం మీద తీవ్రంగా వాదించే స్థితికి వచ్చాడు. ఈశ్వరుని చేతుల్లో రోహిణి మరింతగా కేరింతలు కొడుతూవుంది.

సినిమాహాల్లో సమయం చూసుకుని కృష్ణుడి చెవిలో ఆమాట వేసేదాకా నిలవలేక పోయింది రుక్మిణి.

'పార్వతి పెట్టుకున్న గొలుసు రోల్డు గోల్డు గదండీ! అందుకే ఆ సంగతి చెప్పటానికి నాతో అంత సిగ్గుపడిందట. తప్పేడు. నేనేమో అదంతా గర్వం అని అనుకున్నాను. విన్నారా?'

కృష్ణుడు తీవ్రంగా చూసాడు,

రుక్మిణి సిగ్గుపడి తలతిప్పుకుంది.

ఈశ్వరుడు ఏదో చెప్తున్నాడు బిగ్గరగా. కృష్ణుడి చెయ్యి ఈశ్వరుడి చేతిలో చిక్కుపడి ఆప్యాయత జుర్రుకుంటూ వుంది. ●


విజయ భాస్కర రైస్ కంపెనీ
ఫోన్ 7383
రాంగోపాల్ వీధి....... విజయవాడ.

మావద్ద నాణ్యమైన పాతబియ్యం
సరసమైన (హోల్ సేల్)
ధరలకు లభించును

మహిళలు తమ అమూల్యమైన కాలము వృథాపర్చి బియ్యం బాగు చేసుకొను శ్రమ లేకుండా వడ్లు, నూకలు, మట్టి బెడ్డలు లేకుండా బాగు చేయించిన బియ్యం (అతి స్వల్ప చార్జీలతో) ఇంటివద్ద డెలివరీ ఇచ్చు సౌకర్యముతో సప్లయి చేయబడును.

శాలోఫెన్
బాధానివారిణి మాత్రలు తో
తలనొప్పి, ఫ్లూను వెంటనే నిలిపివేయుండి!
పంటినొప్పి, ఒళ్లునొప్పులని కూడా
వెంటనే పోగొట్టుండి!
బజారులోకి తాజాగా వచ్చిన
శాలోఫెన్ మాత్రలలోని ఔషధాలు
డాక్టర్లు సిఫార్సు చేసేవే!
శాలోఫెన్ ఉన్నచోట బాధ ఉండదు




ఇది అమృతాంజన్
లిమిటెడ్ వారి
తయారింపే
అని గుర్తు ఉంచుకోండి.
FDS AS 1662 TE